కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
బుధవారం 04 డిసెంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# అసమానతలపై బహుజన మహిళలే కొంగు బిగించాలి

- సాధికారత, రాజ్యాధికారం లక్ష్యంగా అడుగులు వేయాలి
- వీర నారీ మణుల ఆశయ సాధన సమితి పిలుపు

5




# అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు

- ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి
- లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి






ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

మంగళవారం రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి మండలంలో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. పర్యటనలో మంత్రి, జీళ్ళచెరువు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. స్వయంగా ట్రాక్టర్ నడుపుకుంటూ కేంద్రానికి వచ్చిన మంత్రిని కేంద్రం ప్రారంభించి, రైతులతో మాట్లాడారు. అనంతరం మల్లెపల్లి గ్రామంలో రూ. 29.70 లక్షలతో, గట్టుసింగారం గ్రామంలో రూ. 20 లక్షల, కూసుమంచి మిగతా 2లో..

## దేశ ప్రజల ఆరోగ్య రుగ్మతలపై తీసుకున్న చర్యలేంటి..?

- రాజ్యసభలో ప్రశ్నించిన ఎంపీ రవిచంద్ర

2



## అనుమతి లేని ప్రైవేట్ హాస్పిటల్ పై డయాగ్నొస్టిక్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి



- కార్పొరేట్, ప్రైవేట్ హాస్పటల్ ఫీజుల దోపిడీని అరికట్టాలి
- ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేయాలి
- పివైఎల్పిఓడబ్ల్యు డిమాండ్

3

# రైతులు నేరుగా కూరగాయల వ్యాపారం చేసేలా చర్యలు

- రాష్ట్ర మంత్రి తుమ్మల
- అగ్రికల్చర్ మార్కెట్ లో షెడ్లు, ప్లాట్ ఫామ్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

కూరగాయలను పండించే రైతులే నేరుగా వచ్చి రైతు బజార్ లో వ్యాపారం చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మిగతా 2లో..

## దేశ ప్రజల ఆరోగ్య రుగ్మతలపై తీసుకున్న చర్యలేంటి..?

- రాజ్యసభలో ప్రశ్నించిన ఎంపీ రవిచంద్ర



**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

దేశ ప్రజల ఆరోగ్య రుగ్మతలపై తీసుకున్న చర్యలేంటి..? రాజ్యసభలో ఎంపీ రవిచంద్ర సూటిగా ప్రశ్నించారు.దరాజ్యసభలో మంగళవారం ప్రశ్నోత్తరాల సందర్భంగా జరిగిన చర్చలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర పాల్గొన్నారు, మాట్లాడారు. ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ.. మానసిక ఆరోగ్య రుగ్మతలపై ప్రజలలో అవగాహన, శ్రేయస్సు పెంపొందిం చేందుకు గ్రామీణ ప్రాంతాలు, చిన్న పట్టణాలలో ఎటువంటి చర్యలు చేపట్టారు? ఈ విషయంలో ఆశా వర్కర్స్, ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారా?ఈ సమస్య నివారణకు తీసుకుంటున్న చర్యలేమిటి? అందుకుంటున్న సాంకేతిక సహాయమేమిటి? కేటాయించిన నిధులెన్ని? ఎంపీ రవిచంద్ర ఇతర సభ్యుల ప్రశ్నలకు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా, సహాయ మంత్రి ప్రతాపరావు గణపత్ రావు జాదవ్ బదులిచ్చారు. గ్రామీణ ప్రాంతాలు, చిన్న పట్టణాలలో ప్రాథమిక వైద్యారోగ్య సేవలను మరింత మెరుగు పర్చేందుకు కేంద్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. "ఆయుష్మాన్ భారత్" పథకాన్ని లక్షకు పైగా కేంద్రాలకు విస్తృతపర్చి 30 ఏండ్లకు పైబడిన వారందరికి షుగర్, బీపీ,దంత, మానసిక, కేన్సర్ తదితర పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. మానసిక ఆరోగ్య రుగ్మతల నివారణకు గాను 2022 అక్టోబర్ 10వతేదీన "నేషనల్ టెలి మెంటల్ హెల్త్ ప్రోగ్రామ్"ప్రారంభించడం జరిగిందని, ఇది 24ఐ7 20భాషలలో పని చేస్తూ విశేష సేవలందిస్తున్నదని పేర్కొన్నారు. ఇందుకు గాను వీడియో సదుపాయంతో ప్రత్యేక యాప్ రూపొందించి అందుబాటులోకి తెచ్చామని, 53 సహాయక కేంద్రాలను (టెలి మానస్ సెల్స్) ఏర్పాటు చేశామని,ఇప్పటి వరకు 15లక్షల 95వేలకు పైగా కాల్స్ వచ్చాయని తెలిపారు. మానసిక ఆరోగ్యంతో బాధపడుతున్న వారిని మొదట ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్ గుర్తించి వారి కుటుంబ సభ్యులకు సైక్రాటిస్ట్ నర్సులతో సరైన అవగాహన కల్పించడం, అవసరమైన మందులు అందించడం రుగుతుందన్నారు. ఈ వ్యాధి తీవ్రత ఎక్కువ ఉన్న వారిని జిల్లా ప్రధాన,ఆపై ఆస్పత్రుల్లో చేర్పించి కౌన్సిలింగ్ ద్వారా, సైక్రాటిస్టులు, నిపుణులతో మెరుగైన వైద్యారోగ్య సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు.

# అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు

(మొదటిపేజీ తరువాయి..)

గ్రామంలో రూ. 53 లక్షలు, నర్సింహుల గూడెం గ్రామంలో రూ. 15 లక్షలతో చేపట్ట నున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయంలో మండలానికి చెందిన 60 మంది లబ్ధిదారులకు రూ. 17.28 లక్షల విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ, సంవత్సరం క్రితం ఇదే రోజు పది సంవత్సరాల నిరంకుశ పాలనకు చరమగీతం పాడి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల, రైతుల రాజ్యమని తెలిపారు. గత ప్రభుత్వం 7.19 లక్షల కోట్ల అప్పు చేస్తే, ప్రస్తుతం అప్పు కింద ప్రతి సంవత్సరం 6500 కోట్ల రూపా యలు చెల్లిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగులేకున్న, రైతు సంక్షేమం కోసం 27 రోజుల్లో 21 వేల కోట్లు రెండు లక్షల రూపాయల అప్పు తీసుకున్న రైతులకు రుణమాఫీ చేశామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సరం లోపే యువతకు 53 వేల ఉద్యోగాలు ఇచ్చామని మంత్రి తెలిపారు. మహిళలకు రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,ఆర్టీసీ బస్సు లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. వరి వేస్తే ఉరి అని గత ప్రభుత్వం అంటే ఇందిరమ్మ ప్రభుత్వం క్వింటాలుకి 500 రూపాయల బోనస్ ఇచ్చి పండుగ చేసిందన్నారు. గతంలో క్వింటా ధాన్యానికి 8 నుండి 10 కిలోల తరుగు తీస్తే ఇప్పుడు ఒక్క కేజీ కూడా తరుగు తీయలేదన్నారు. రైతు భరోసా ను సంక్రాంతి తరువాత ఇస్తామని ముఖ్యమంత్రి తెలిపా





రన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఈనెల 5 న యాప్ ప్రారంభం చేయనున్నట్లు, ప్రతి గ్రామానికి బృందాలు వస్తాయని, పేదవా రిలో కడు పేదవారికి మొదటగా ఇందిరమ్మ ఇండ్లు అందజేయాలన్నారు. పేదవారికి 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు. గత10 సంవత్సరాలు ప్రభుత్వం మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచలేదని, ఇందిరమ్మ ప్రభుత్వం మెస్ చార్జీలు 40 శాతం, కాస్మెటిక్ చార్జీలు 200 శాతం పెంచామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 66 లక్షల 77 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తే 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింద న్నారు. ఇంత పెద్ద మొత్తంలో ధాన్యం దిగుబ డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ రాలేదన్నారు. రైతులు మోములో ఆనందం చూస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ ప్రభుత్వం పేదవారి శ్రేయస్సు కోసం పని చేస్తుందని, పార్టీలకు అతీతంగా పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మంత్రి తెలిపారు. మొదటి విడత లో రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నట్లు మంత్రి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు,రైతు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేయనున్నట్లు అన్నారు. ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 99 వేల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం వచ్చిందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఏ దళారికి రూపాయి ఇవ్వాల్సిన పనిలేదని, ప్రభుత్వం ప్రతి పేదవారికి ఇళ్ళు ఇచ్చితీరుతుందని మంత్రి అన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాలు కూడా ఈ ప్రభుత్వం ఉండే విధంగా పనిచేస్తామని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అన్నీ అమలు చేస్తున్నామని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నేరుగా కూరగాయల వ్యాపారం చేసేలా చర్యలు

(మొదటిపేజీ తరువాయి..)

మంత్రి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్ లో భక్త రామదాసు కళాక్షేత్రం ప్రక్కన ఉన్న పాత అగ్రికల్చర్ మార్కెట్ స్థలం నందు మునిసిపల్ సాధారణ నిధులు 41 లక్షల 50 వేల అంచనా వ్యయంతో చేపట్టిన షెడ్లు, ప్లాట్ ఫామ్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఖమ్మం పట్టణానికి చుట్టుప్రక్కల ఉన్న కూరగాయలు పండించే రైతులు నేరుగా మార్కెట్ కు వచ్చి కూరగాయలను అమ్ముకోవడం వల్ల వినియోగ దారులకు, రైతులకు లాభం చేకూరుతుందని



అన్నారు. రఘునాథపాలెం మండలంలోని వివిధ గ్రామాల్లో కూరగాయలు పండించే రైతులు నేరుగా వచ్చి మార్కెట్ స్థలం నందు నిర్మిస్తున్న షెడ్లు, ప్లాట్ ఫార్మ్‌లలో కూరగా యలు అమ్ముకోవాలని మంత్రి తెలిపారు. నగరంలో ఉన్న ప్రజలకు నాణ్యమైన కూరగాయలు అందుతాయని, ఎక్కడా దళారులు రావడానికి వీలు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఆర్డీఓ నరసింహా రావు, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీమ్, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని ప్రైవేట్ హాస్పిటల్ పై డయాగ్నొస్టిక్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

- కార్పొరేట్, ప్రైవేట్ హాస్పటల్ ఫీజుల దోపిడీని అరికట్టాలి
- ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేయాలి
- పివైఎల్‌పిఓడబ్ల్యు డిమాండ్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**





ప్రభుత్వ ఆసుపత్రులో నాణ్యమైన వైద్యం పూర్తిస్థాయిలో అంతక పోవడంతో పేదలు తప్పని పరిస్థితిలో ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. దీనిని ఆసరాగా చేసుకున్న కొన్ని ప్రైవేటు హాస్పిటల్స్ చిన్న రోగాన్ని పెద్దగా చూపుతూ పేదల నుంచి పెద్దమొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి పి వై ఎల్ జిల్లా కార్యదర్శి ఎన్ వి రాకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ హాస్పిటల్ బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ పి వై ఎల్ పి ఓ డబ్ల్యు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తలపెట్టింది అందులో భాగంగా మంగళవారం పి ఓ డబ్ల్యు-పి వై ఎల్ బృందం ఖమ్మం నగరంలోని పలు ప్రైవేట్ హాస్పిటల్స్ ను సర్వే చేసి అనంతరం డాక్టర్స్ తో మాట్లాడారు. ఖమ్మం జిల్లాలోని కొన్ని ప్రైవేట్ హాస్పిటళ్లలో దోపిడీ ఎక్కువైంది ఎవరైనా అనారోగ్యంతో హాస్పిటల్ లో అడుగుపెడితే చాలు వివిధ రకాల టెస్టులు రాసి అందినకాడికి దండుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరికొన్ని ప్రైవేట్ హాస్పిటల్ల యాజమాన్యాలు కొందరు ఆర్ఎంపీలు, పిఆర్ఓలను ఏజెంట్లుగా మార్చుకుని పేషెంట్లను రప్పించుకుంటున్నారని వారన్నారు. పేషంట్ల సమస్య, బిల్లును బట్టి కమీషన్ అందజేస్తున్నాయి. చిన్నా పెద్ద, ముసలి, ముతక ఇలా ఎవరినీ వదిలిపెట్టడం లేదు వైద్య పరీక్షల పేరుతో, మందుల పేరుతో ఆపరేషన్ల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే అనుమతి లేని ప్రైవేట్ హాస్పిటల్ పై డయాగ్నొస్టిక్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి కోరారు. ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేసి ప్రైవేట్ హాస్పటల్ దోపిడిని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు లేని ఎడల పెద్ద ఎత్తున ఉద్యమానికైనా వెనకాడబోమని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సర్వేలో పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోకినపల్లి లలిత ఆవుల మంగతాయి జిల్లా ఉపాధ్యక్షులు ఝాన్సీ పి వై ఎల్ నాయకులు తోట రమేష్, శివ పాల్గొన్నారు.

# 'మచ్చ శ్రీకాంత్' పై తగు చర్యలు తీసుకోవాలి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**



ఖమ్మం నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో 104 డ్రైవర్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేశగాని శంకర్ మాట్లాడుతూ మచ్చ శ్రీకాంత్ (తండ్రి) సత్యనారాయణ 2013 ఉమ్మడి ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో కారుణ్య నియామకంలో తప్పుడు సర్టిఫికెట్లు పెట్టి అక్రమార్గంలో ప్రభుత్వ ఉద్యోగం పొందాడని ఆరోపించారు. పిన్న తల్లివి పిన్న తలకి పుట్టిన ఇద్దరు పిల్లలవి కూడా నక్లి సర్టిఫికెట్లు అని అన్నారు. సంబంధించిన అధికారులు విచారణ చేపట్టి అతనిపై తగు చర్యలు తీసుకోవాలని పత్రిక ముఖంగా కోరారు. అతని యొక్క స్టడీ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, నోటరీ, నో ప్రాపర్టీ సర్టిఫికెట్, నో ఎర్నింగ్ సర్టిఫికెట్, తల్లి డెత్ సర్టిఫికెట్లు పూర్తిగా నకిలీవి. శ్రీకాంత్ యొక్క తల్లి చనిపోయే నాటికి శ్రీకాంత్ యొక్క వయసు 5 సంవత్సరాలు. శ్రీకాంత్ యొక్క అన్న వయసు 7 సంవత్సరాలు. తల్లి చనిపోగానే తండ్రి మరొక గవర్నమెంట్ ఉద్యోగస్తురాలు ఐన అనసూరి సత్యవాణిని వివాహ మాడారు. అనసూరి సత్యవాణి అప్పటికే ఆమె గవర్నమెంట్ ఉద్యోగస్తురాలు. కాలక్రమంలో సత్యవాణి కి ఇద్దరు పిల్లలు జన్మించినంక మచ్చ సత్యనారాయణ చనిపోవడం జరిగినది. పినతల్లి తల్లి కాబట్టి ఆమె బతికుండగా వీరి ఉద్యోగానికి అనర్హులు. అంతేకాకుండా సత్యవాణి బతికే ఉన్న , ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్న ఆమెకు పుట్టిన పిల్లలు చనిపోయిన శ్రీకాంత్ తల్లికి పుట్టినట్టుగా చూయించి దొంగ ఫ్యామిలీ మెంబర్స్ తీసుకున్నారు అని అన్నారు. అంతేకాకుండా సత్యవాణికి పుట్టిన పిల్లలకి సత్యవాణి బతికుండగానే చనిపోయిన తల్లి కొడుకుని గార్డెన్ గా చూయించి తప్పుడు నోటరీ సమర్పించినారు. నో ప్రాపర్టీ సర్టిఫికెట్ విషయంలో కూడా శ్రీకాంత్ కి చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో 646 బై ఆ సర్వే నెంబర్ లో రెండు ఎకరాల భూమి కలిగి ఉన్నది . మరి నో ప్రాపర్టీ సర్టిఫికెట్ ఎక్కడి నుంచి వచ్చినది. నో ఎర్నింగ్ సర్టిఫికెట్ కూడా భూమి మీద వచ్చిన సంపాదన చేయించకుండా మాకు ఆదాయం లేదని నో ఎర్నింగ్ సర్టిఫికెట్ సృష్టించి తీసుకొచ్చేవారు. మరియు టెన్త్ సర్టిఫికెట్ లో ఒక డేట్ ఆఫ్ బర్త్ , ఇంటర్మీడియట్ సర్టిఫికెట్ లో మరొక డేట్ ఆఫ్ బర్త్ ఉన్నది. శ్రీకాంత్ చదువుకున్నది నాగులవంచ గ్రామం ఇంటర్మీడియట్ చదువుకుంది ఖమ్మంలో ఆస్తిపాస్తులు మొత్తం ఖమ్మం జిల్లాలో ఉన్నాయి. కానీ సర్టిఫికెట్లు మొత్తం కూడా తోటపల్లి గ్రామం నుంచి ఏమీ లేనట్టుగా తీసుకొని ప్రభుత్వాన్ని మోసం చేశాడు అని పేర్కొన్నారు. వీటన్నింటి పై ఉన్నతాధికారులు విచారణ జరిపించి తక్షణమే శ్రీకాంత్ పై ప్రభుత్వాన్ని మోసం చేసిన కేసు పెట్టి, అతని నుండి రెవెన్యూ యాక్ట్ ప్రకారం ఇప్పటివరకు తీసుకున్న జీతాన్ని రికవరీ చేస్తూ , అతని యొక్క సర్టిఫికెట్లు అన్ని ఫేక్ అని కూడా ముద్ర వేయాల్సి అవసరం ఉన్నదని అన్నారు.

## శ్రీకాంతాచారి త్యాగం చరిత్రలో నిలుస్తుంది: మాజీ ఎంపీ నామ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



తెలంగాణ మలి దశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2009 డిసెంబర్ 3న తన ప్రాణాలను అర్పించిన కాసోజు శ్రీకాంతాచారి త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ, నాడు కేసీఆర్ అరెస్టుకు నిరసనగా నవంబర్ 29న ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించు కున్న శ్రీకాంతాచారి ఐదు రోజుల పాటు గాయాలతో పోరాడి, చివరకు డిసెంబర్ 3, 2009 న 'జై తెలంగాణ' నినాదంతో తుదిశ్వాస విడిచారు" అని తెలిపారు. మనమంతా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని నామ తెలిపారు.

## కొనసాగుతున్న టిడిపి సభ్యత్వ నమోదు



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

మధిర పట్టణం 13వ వార్డులో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల ఆన్ లైన్ నమోదు కార్యక్రమం, టిడిపి ఖమ్మం పార్లమెంటరీ అడహాక్ కమిటీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యంలో ఈరోజు జరిగింది. పలువురు పార్టీ సభ్యులు వారి సభ్యత్వాన్ని రెన్యువల్ చేయించుకున్నారు. పార్టీ కుటుంబ సభ్యులు కొందరు పార్టీ నూతన సభ్యత్వాన్ని స్వీకరించారు. నూతనంగా టిడిపి సభ్యత్వం పొందినవారిని డాక్టర్ రామనాథం, పార్టీలోకి ఆహ్వానించి అభినందనలు తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక మాజీ కార్యదర్శి చేకూరి శేఖర్ బాబు, మధిర పట్టణ మాజీ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, ఐటిడిపి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్ నాయకులు అనుమోలు సతీష్, వాసిరెడ్డి ఈశ్వర్, గోపి తదితరులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆఫీసులో ఘనంగా శ్రీకాంతాచారి వర్ధంతి వేడుకలు..



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తెలంగాణ ఉద్యమకారులపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండ, కేసీఆర్ అరెస్టును చూసి తట్టుకోలేకపోయిన శ్రీకాంతాచారి అగ్నికి ఆహుతి అయ్యి అమరుడయ్యాడు. శ్రీకాంతాచారి ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసింది. శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా శ్రీకాంతాచారి చిత్రపటానికి ఘనంగా నివాళులు, జోహార్లు అర్పించిన ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు..

## ఫార్మసికి మంచి భవిష్యత్

- విద్యాభివృద్ధిలో పిఎస్ఆర్ ట్రస్ట్ సేవలు అభినందనీయం



- డీఎంహెచ్ ఓ కళావతి బాయి

ఖమ్మం అర్బన్, కెరటం న్యూస్ ప్రతినిధి

ఫార్మసికి రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కళావతిబాయి తెలిపారు. ఫార్మసి పూర్తి చేస్తే ఉపాధి దొరకడంతో పాటు సేవా రంగంలో ఉన్న తృప్తి కలుగుతుందన్నారు. పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు తరుపున మంగళవారం కొణిజర్ల మండలం తుమ్మల పల్లికి చెందిన బి ఫార్మసి విద్యార్థిని పందిళ్ల ఉషారాణికి రూ. 20వేల చెక్కును అందజేశారు. పిఎస్ఆర్ ట్రస్టు ఉషారాణికి -మూడు సంవత్సరాల నుండి చదువు నిమిత్తం ప్రతి యేటా రూ.20వేలను అందిస్తుంది. ఈ సందర్భంగా కళావతిబాయి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి పిఎస్ఆర్ ట్రస్టు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఉత్తమ -విద్యార్థులకు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చదువుకునేందుకు ట్రస్టు దోహదపడుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉత్తమ ప్రతిభ కనపరిస్తే ఉపాధికి కొరత లేదన్నారు. పిఎస్ఆర్ ట్రస్టు విద్యా సేవలో మరింత పురోగమించాలన్నారు. ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పరిశ పుల్లయ్య మాట్లాడుతూ విద్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పన, వివిధ సాంకేతిక కోర్సుల్లో విద్యను అభ్యసిస్తున్న వారికి ఆర్థిక చేయూతనందించేందుకు ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్హెచ్వో డాక్టర్ సైదులు, ఉషారాణి తల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి పల్లివేట ఉత్సవం



మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

మధిర పట్టణంలోని లడక బజార్ అయ్యప్ప నగర్లో వేంచేసి ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి వారి బ్రహ్మోత్సవా లలో భాగంగా మంగళవారం అయ్యప్ప స్వామి పల్లివేట ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. గత నెల 27వ తేదీ నుండి ప్రారంభమైన ఉత్సవాలలో భాగంగా మంగళవారం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన రథం పై ఉంచి అయ్యప్ప స్వాములు భజనలు చేస్తూ ఘనంగా ఊరేగించారు. ఊరేగింపు అనంతరం తిరిగి స్వామివారి ఆలయం వద్దకు చేరుకున్న స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఆలయ మండపంలో ఉంచి పల్లికురుప్ప( శయ్య ) కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారితో పాటు మాలధారులు, భక్తులు ఆలయ మండపంలో నిద్ర చేశారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక నిర్వాహకులు చలువది ధర్మారావు, చలువాది శ్రీనివాసరావు, దేవిశెట్టి రంగారావు, గురుస్వాములు వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, పాసికంటి గాంధీ, భాస్కర్ స్వామి తో పాటు పెద్ద ఎత్తున అయ్యప్పలు భక్తులు పాల్గొన్నారు.

# నూతన కాలనీలలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు

- రాష్ట్ర మంత్రి తుమ్మల
- వైఎస్ఆర్ నగర్ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి
- సిఎం. కప్ బ్రోచర్, లోగో ను ఆవిష్కరించిన మంత్రి తుమ్మల






ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలో విలీనమైన, నూతన కాలనీలలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మంత్రి, ఖమ్మం మున్సిపల్ పరిధిలోని 8వ డివిజన్ వైఎస్ఆర్ నగర్ కాలనీలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 4 కోట్ల 10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వైయస్సార్ కాలనీ ప్రజల అభ్యర్థన మేరకు ఈనాడు కార్యాలయం వద్ద రిక్వెస్ట్ బస్ స్టాప్, బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని మంత్రి ఖమ్మం ఆర్టీసి అధికారులను చరవాణిలో ఆదేశించారు. ఎస్.ఆర్. గార్డెన్స్ నుంచి వై.ఎస్.ఆర్. నగర్ కాలనీ వైపు నుండి మండలానికి వెళ్ళే రోడ్డులో బస్సులు లేక పాఠశాల విద్యార్థినులు, మహిళలకు ఇబ్బంది ఉన్నందున ప్రత్యేకంగా బస్సు వేయాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నూతనంగా ఇండ్లు నిర్మించుకున్న పేదల కాలనీలు, నగరంలో నూతనంగా విలీనమైన గ్రామాల దగ్గర మౌళిక వసతులు కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామని, దానిని నిలబెట్టే దిశగా ముఖ్యమంత్రితో చర్చించి ప్రత్యేకంగా 100 కోట్ల నిధులు తెచ్చామని అన్నారు. వైయస్సార్ కాలనీలో ప్రజలకు ఉన్న విద్యుత్ కనెక్షన్ల సమస్య పరిష్కరించాలని, మున్సిపల్ అధికారులు సక్రమమైన ఇండ్లకు ఇంటి నెంబర్ వెంటనే కేటాయించాలని మంత్రి సూచించారు. గత 5 సంవత్సరాల కాలంలో అనేక అరాచకాలు జరిగాయని, వీటిని విచారించి న్యాయంగా ఉన్న వారికి తప్పనిసరిగా వసతులు కల్పించాలని అన్నారు. అనంతరం సిఎం కప్ క్రీడా పోటీల బ్రోచర్, లోగో లను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతీమా జోహారా, ఆర్డీఓ నరసింహా రావు, 8వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు, కార్పొరేటర్లు కమర్తపు మురళీ, కొత్తపల్లి నీరజ, జిల్లా యువజన, క్రీడా సంక్షేమ శాఖ అధికారి సునీల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మందా కృష్ణా మాలలపై నీ పద్ధతి ఇకనైనా మార్చుకో...

- లేకుంటే నీ జాతి నుండి నీకు గుణపాఠం తప్పదు
- ఐఎమ్ఎల్ఏ ప్రధాన కార్యదర్శి మర్రి ప్రకాష్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలో ఇమ్లా ప్రధాన కార్య దర్శి మర్రి ప్రకాష్ మాట్లాడుతూ ప్రపంచం లోనే అత్యంత మేధావి (నాలెడ్జి అఫ్ ది వరల్డ్) పేరు గాంచి ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం అయిన భారత రాజ్యాంగాన్ని కమిటీ సభ్యులు ఎక్కడెక్కడో ఉంటూ సహకా రం అందించకున్నా ఒంటి చేత్తో రాసిన దా బీ ఆర్ అంబేద్కర్ ని ఏకవచనంతో సంభో దిస్తూ.. ముప్పది ఏండ్లు గా ఒక్కో ఎన్నికల ప్పుడు ఒక్కో పార్టీకి అనుకూలంగా నీవు మద్దతిస్తూ నీ కులపోట్లను తాకట్టు పెట్టే నీకు.. ఎన్నెన్నో పరిశ్రమలు పెడుతూ వాటిలో దళితులకు వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించి హైదరాబాద్ నగరం లో స్లం ఏరియాలోని దళితులకు 70 వేల నివాస గృహాలు ఏర్పాటు చేసిన గుడిసెల వెంకటస్వామి గా పేరు గాంచిన మా మాలల ఆత్మస్థైర్యం మా మాలల రాష్ట్ర నాయకుడు దళితుల ఆశాజ్యోతి పారిశ్రామిక వేత్త అయిన డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి



చెన్నూరు ఎమ్ ఎల్ ఎ పై... మనువాదుల పంచన చేరి వాళ్ళ కాళ్ళు పట్టుకుంటూ 30 ఏండ్లుగా తిరిగే నీవు ఏ ఎండ కా గొడుగు పట్టే నీవు వివేక్ పై మాలలపై అంబేద్కర్ పై అవాకులు చెవాకులు పేలితే తగిన బుద్ది చెప్పాల్సి వస్తుంది.. మందా కృష్ణమాదిగ గుర్తు పెట్టుకో.. ఎస్సీ జనాభా పెరిగిన దానికి అనుగుణంగా ఎస్సీ రిసర్వేషన్ శాతన్ని 15% నుండి 20% నికి పెంచాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ కల్పించాలి అని, ఎస్సి ఎస్టీ ప్రభుత్వ రంగంలో ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని చేసే పోరాటాలకు చేతనైతే మాతో కలిసి రా.. అసలు మనువాది ఎవరో మాన వత్వం ఉన్న వారెవరో ప్రజలు గమనిస్తూనే ఉన్నారు.మాటిమాటికి మనువాదులు అంటూ మనువాద పార్టీలతో అంటకాగే నీవు మనువా దివి మనువాదుల మనుస్మృతి ని తగలపెట్టిన అంబేద్కర్ వారసులం మేము మనువాదులపై పోరాడిన చరిత్ర మా అయ్య అంబేద్కర్ వారసత్వం పునికి పుచ్చుకొన్న చరిత్ర మాది అని అన్నారు.

# శ్రీ చైతన్యలో సేవ్ ఇండియా ప్రోగ్రాం సక్సెస్

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ స్కూల్ ఖమ్మం సీబీఎస్ ఈ బ్రాంచ్ లో సేవ్ ఇండియా ప్రోగ్రాం నిర్వహించి ప్రజల్లో ట్రాఫిక్ యొక్క నియమ నిబంధనలు గుర్తు చేస్తూ ఖమ్మం సీబీఎస్ఈ బ్రాంచ్ నుండి లకారం ట్యాంక్ బండ్ వరకు ప్ల కార్డ్స్ పట్టుకొని ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ ప్రోగ్రాం కి ముఖ్య అతిథిగా వచ్చిన శ్రీ చైతన్య డైరెక్టర్




శ్రీవిద్య మాట్లాడుతూ మానవుని జీవితంలో నిరంతర ప్రయాణం కొనసాగుతూనే ఉంటుంది ఆ ప్రయాణం అనేది నియమ నిబంధనలతో కూడినటువంటి ప్రయాణం చేసినట్లయితే అందరూ చక్కగా వారి యొక్క గమ్యాన్ని చేరగలుగుతారు కాబట్టి అందరు తమ యొక్క రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పాటించాలని ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని సీబీఎస్ఈ బ్రాంచ్ ఖమ్మం ప్రిన్సిపల్ నాగప్రవీణ జెండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సురేష్, ఇన్చార్జెస్, పీఈటీ లు పాల్గొన్నారుం.

# అసమానతలపై బహుజన మహిళలే కొంగు బిగించాలి

- సాధికారత, రాజ్యాధికారం లక్ష్యంగా అడుగులు వేయాలి
- వీర నారీ మణుల ఆశయ సాధన సమితి పిలుపు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

భారతదేశ రాజ్యాంగం స్త్రీ పురుష అనే వివక్షత లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించింది. అయినప్పటికీ స్త్రీ పురుషుల మధ్య ఎన్నో అసమానతలు ఇప్పటికీ కొనసాగటం విచారకరం. పురుషుల తోపాటు మహిళలకు సైతం దేశంలో సమాన హక్కులు మన రాజ్యాంగం కల్పించిన ఆచరణలో మాత్రం సమాన హక్కులు కాలరాయ పడుతున్నాయి. మహిళలకు మహిళలు కావటం మొదటి అనర్హత గా ఆ లిఖిత రాజ్యాంగాన్ని , దేశ రాజ్యాంగాన్ని సమాంతరంగా పురుష సామాజిక ఆధిపత్య సమాజం అమలు పరుస్తోంది. నేనే పద్యంలో ఈ నేపథ్యంలో కొంత మంది మహిళలకు తప్ప అత్యధిక శాతం పురుషులకే రాజ్యాధికారం లభిస్తోంది. దేశంలో పార్టీల నాయకత్వం, ఆజ మాయిషి అంతా పురుషుల చేతుల లోనే కేంద్రీకృతమై పోయింది. ఫలితంగా చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యం నామ మాత్రం గా మారింది. ఆ నామమాత్రపు ఫలాలు అగ్రవర్ణాలకు చెందిన మహిళల కే దక్కుతున్నాయి. ఇటువంటి క్రమంలో బహు జన మహిళలకు అవకాశాలు అనేవి కష్ట సాధ్యంగా మారాయి. మాయావతి లాంటి దళిత మహిళ ముఖ్యమంత్రి స్థాయికి ఎదగటం వెనుక కాన్సిరాం లాంటి వ్యక్తులు, దివంగత తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత కు దివంగత ముఖ్యమంత్రి ఎంజీఆర్ , ప్రస్తుత బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ వంటి వ్యక్తులకు స్వయం కృషి, సిపిఎం ప్రజావ్యతిరేక పాలన అందలం ఎక్కడానికి నిచ్చెన మెట్ల వల్లే పని చేశాయి. చాలామంది ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు రాజ్యసభ సభ్యులు సైతం అగ్రవర్ణాలకు చెందిన




పురుషులు లేదా వారికి సంబంధించిన మహిళలకు అవకాశం లభించే స్థితి. ఉన్నత చదువులు చదువుకున్నా, జ్ఞానాన్ని సముపార్జించుకున్నా.... బహుజన మహిళలు రాజ్యాధికారానికి బహుదూరంగానే ఉండవలసిన పరిస్థితులు నెలకొని ఉన్నాయి. రాజ్యాధికారం దక్కని పక్షంలో ఆ జాతులు వర్గాలకు ఏ విధంగా అయితే సాధికారత లభించదో అదేవిధంగా బహుజన మహిళలకు సైతం ఏమాత్రం సాధికారత లభించదు. రాజ్యాధికారం తగ్గని మహిళలకు సాధికారత కల్పించే లక్ష్యంగా మహిళ రిజర్వేషన్లను అమలు చేయాలని గత కొన్ని దశాబ్దాలుగా చెస్తు వచ్చిన ప్రయత్నం ఇటీవల కాలంలో నెరవేరింది. మహిళా రిజర్వేషన్ల బిల్లు వల్ల మహిళ సాధికారత సాధ్యమా ? అంటే నేతి బీరకాయలో నెయ్యిని అన్వేషించటమే . ప్రస్తుత రూపంలో మహిళా రిజర్వేషన్ల బిల్లు వల్ల అగ్రవర్ణాల మహిళలకు తప్ప బహుజన మహిళలకు ఈ రిజర్వేషన్లు రాజ్యాధికారాన్ని ప్రసాదించే అవకాశాలు కనిపించడం లేదు. దేశ జనాభాలో అత్యధిక శాతం బహుజనుల సంఖ్య రాగా అత్యల్ప శాతం అగ్రవర్ణాలది. పార్టీలు ,పార్టీల నాయకత్వం,అధికారం అగ్రవర్ణాల చేతులలో, బహుజన చేతులలో జెండాలు ఉన్నంతకాలం అగ్రవర్ణాల దే రాజ్యాధికారం. ఈ విధమైన పరిస్థితులలో బహుజన మహిళలకు రాజ్యాధికారం కలగానే మిగిలిపోయే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో బహుజన మహిళలు తాము పోషించాల్సిన పాత్ర,తమ కర్తవ్యాలు ఏమిటో గ్రహించాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతో ఉంది. తమకు సైతం రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకుంటూ రాజ్యాధికారం దిశగా ఏ విధంగా ప్రయాణం చేయాలి? ఎలాంటి మార్గం అనుసరించాలి ? ఎలాంటి ప్రణాళిక రచించాలి ? మరేటు వంటి అడుగులు వేయాలి ? అనే దాని గురించి చర్చించడమే కాకుండా అమలుకు ముందడుగులు వేయాల్సిన సమయం , సందర్భం ఇదే. ఈ అంశాలపై బహుజన మహిళలకు అవగాహన, చైతన్యం పెంపొదించడానికి స్థానిక సంస్థల ఎన్నికల ముంగిట.." రాజ్యాధికారం మహిళా రిజర్వేషన్లు బహుజన మహిళల కర్తవ్యాలు " అనే విషయంపై సదస్సు నిర్వహించాలని వీరానారీమణుల ఆశయ సాధన సమితి నిర్ణయించింది. కులమత రాజకీయాలకు అతీతంగా బహుజన మహిళలు ఈనెల ఆరవ తేదీన ఉదయం 10 గంటలకు ఖమ్మం నగరంలోని శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రం ఆడిటోరియంలో సదస్సు తలపెట్టడం జరిగింది. ఈ సదస్సును విజయవంతం చేయాల్సిన బాధ్యత బహుజన మహిళలపైనే ఉందని సమితి అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి , లీగల్ అడ్వైజర్ షేక్. నజీమా , ఉపాధ్యక్షురాళ్ళు భూక్య జ్యోతి , జాన్ బీ, ప్రధాన కార్యదర్శి బి. త్రివేణి , సహాయ కార్యదర్శి లలిత , కార్యదర్శి కలకోటి చందు , అధికార ప్రతినిధి భవాని తెలిపారు.

# గడ్డం వివేక్ పై విమర్శలు సిగ్గు చేటు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిపై ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేసినవ్యాఖ్యలను బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మాల మహానాడు గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్ ఖండించారు గడ్డం వివేక్ వెంకటస్వామి వారి తండ్రి వెంకటస్వామి కాక బడుగు బలహీన వర్గాల చైతన్యానికి అభివృద్ధికి ఎంతో కృషి చేశారని పార్లమెంటు సభ్యుడుగా తెలంగాణ రాష్ట్ర సాధనకై వివేక్ వెంకటస్వామి రాజీలేని పోరాటాలు నిర్వహించారని లింగాల రవికుమార్ పేర్కొన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాధించిన రిజర్వేషన్లు ఎస్సీలు ఉమ్మడిగా ప్రతిభా ఆధారంగా లబ్ధి పొందుతున్నారని మాలలు మాదిగలను అనిచివేశారనేది వాస్తవం కాదని మాలలపై అసత్య ప్రచారం సరికాదని లింగాల పేర్కొన్నారు. మాల మాదిగలు ఇంకా పూర్తిస్థాయిలో అభివృద్ధిని సాధించలే దని ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లు 20శాతం పెంచేందుకు ప్రైవే ట్ రంగంలో రిజర్వేషన్ల కల్పించేందుకు మాల మాదిగలు కలిసి ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఐక్యతతో రాజ్యాధికారానికి బాటలు వేసేందుకు కలిసి పోరాడదాం అని లింగాల రవికుమార్ పిలుపునిచ్చారు. హైదరాబాదులో మాలల సింహ గర్జన సభకు స్వచ్ఛందంగా తరలి వచ్చిన లక్షలాదిమంది ప్రజలతో సభ విజయవంతమైందని సభకు విచ్చేసిన మాలలకు కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి లింగాల రవికుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కాసిమల్ల నాగేశ్వరరావు ఎర్ర గంగాధర్ దుంపలవినోద్ ఎల్ క్రాంత్ కుమార్ దారా ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సులు పెంచాలని జరిగే ధర్నాను జయప్రదం చేయాలి

**సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

మహిళలకు ఉచిత ప్రయాణం పేరిట ప్రభుత్వం ప్రకటించిన పథకము నీరుగారి పోతుందని సరైన బస్సులు లేకపోవడం కారణంగా మహిళలు విద్యార్థినిలు నిరుద్యోగులు ఆ పథకాన్ని సరిగా వినియోగించుకునే పరిస్థితి లేదని ప్రయాణికుల సంఖ్య కనుగుణంగా బస్సులు పెంచాలని,రద్దయిన గ్రామీణ రూటులో బస్సులో పునరుద్ధరించాలని, కాలం చెల్లిన బస్సులోను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో రేపు ఖమ్మం జిల్లాలో బస్ డిపోలు ముందు జరిగే ఆందోళన జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా



కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ బందెల వెంకయ్య పిలుపునిచ్చారు. మంగళవారం నాడు రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఖమ్మం డివిజన స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ కాలం చెల్లిన బస్సులతో ప్రయాణికులు అనే అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని గ్రామీణ ప్రాంతాల నుంచి విద్య ఉపాధి హాస్పిటల్స్ వచ్చేందుకు సరైనటువంటి బస్సు సర్వీసులు లేవని వారుఆవేదన వ్యక్తం చేశారు.ఫ్రీ టికెట్ మహిళామనలపై కండక్టర్లు దురుసు ప్రవర్తన కూడా అక్కడక్కడ జరుగుతా ఉందని వీటన్నిటిని నిరోధించడం కోసం మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లాలో అన్ని డిపోల ముందు పెద్ద ఎత్తున మహిళలు ప్రజలు ధర్నాలోకి పాల్గొని భాగస్వామ్యం కావాలని ఆయన సందర్భంగా కోరారు.రాజకీయ లేకుండా అర్హులందరికీ ఇల్లు,ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డివిజన జిల్లా నాయకులు మలిదు నాగేశ్వరరావు ఖమ్మం కార్యదర్శి ఝాన్సీ నాయకులు మంగతాయి కే శ్రీను శోభ రాకేష్ అప్పారావు శ్రీను మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి గిరిజన జీవన విధానంపై మహారాష్ట్ర శాస్త్రవేత్తల బృందం అధ్యయనం

**ఏజెన్సీ ప్రాంతాల పర్యటనలో అనేక అంశాలు పరిశీలించిన బృందం**

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం డిసెంబర్ 3:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అధిక శాతం ఉన్న ఆదివాసి గిరిజనుల జీవన విధానం, వారి ఆచార సంప్రదాయాల పరిశీలనకై మహారాష్ట్ర శాస్త్రవేత్తల బృందం మంగళవారం భద్రాచలం ఏజెన్సీకి చేరుకొని గా కొండకోనల్లో నివసిస్తూ, అటవీ ప్రాంతంలో దొరికే అటవీ ఫలాలు, సహజ వనరులతో సేంద్రీయ వ్యవసాయం చేసుకుంటూ జీవనంసాగించడంతోపాటు ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు పాటిస్తూ వివిధ రకాలైన బలవర్ధకమైన ఆదివాసి వంటకాలు, పాత తరం కళాకృతులను తయారుచేసి జీవనోపాధి పొందుతున్న ఆదివాసి గిరిజనుల జీవనస్థితిగతులను తెలుసుకోవడానికి ఈ బృందం ఈ పర్యటన చేస్తుంది. ఇందులో భాగంగా ముందుగా ఐటీసీ బిపిఎల్ లో సాగు చేస్తున్న వెదురు ప్లాంటేషన్ బృందం పరిశీలించింది . అనంతరం భద్రాచలంలోని ఐటీడీఏ ప్రాంగణంలో ఉన్న ట్రైబల్ మ్యూజియంను ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీకాంత్ గుంగా, రాహుల్ కుమార్, టెక్నికల్ ఎగ్జిక్యూటివ్ సిద్ధి పెద్నేకర్, అమృత బెల్స్ తిలకించి గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు గురించి ట్రైబల్ మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామిని అడిగి తెలుసుకున్నారు. దుమ్ముగూడెం మండలంలో మారుమూల గిరిజన



గ్రామమైన చిన్న నల్లబెల్లి గ్రామపంచాయతీ టైలర్ పేట గ్రామాన్ని సందర్శించి ఆ గ్రామంలోని ఆదివాసి గిరిజనుల జీవనస్థితిగతుల గురించి గిరిజనులను అడిగి తెలుసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన రైతు మహిళలను వెదురు చెట్ల పెంపకానికి సంబంధించిన ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారికి అవగాహన కల్పించి వారి పంట పొలాల చుట్టూ గట్ల పైన వెదురు మొక్కలు నాటి ఎకరానికి సంవత్సర ఆదాయం లక్ష రూపాయలు వచ్చేలా చేసుకోవచ్చని అంతర్ పంటలుగా కూడా వెదురు మొక్కలు వేసుకొని తక్కువ పెట్టుబడి తో అధిక లాభాలు పొందవచ్చని, త్వరలో గిరిజన రైతు మహిళలను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తామని బృందం సభ్యులు గిరిజన మహిళలకు తెలిపారు. ఈ సందర్భంగా బృందంలోని సీనియర్ సభ్యుడు డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ సూచనలు మేరకు కొత్తగూడెం జిల్లా సందర్శన ప్రాంత అభివృద్ధి జీవనోపాదుల పరంగా విలువైన అనుభూతి కలిగిందని, ఈ జిల్లా వ్యవసాయం, తోటల పంటల సాగు కోసం అపారమైన అవకాశాలు కలిగి ఉందని, జిల్లా ప్రజలు వివిధ జీవనోపాదులలో నిమగ్నమై ఉండడం చాలా సంతోషమని, ఈ ప్రాంత ప్రజల జీవన విధానం చాలా వైవిధ్యంగా ఉందని అన్నారు. కొత్తగూడెం జిల్లాలో వ్యవసాయ వాతావరణం జీవవైవిధ్య పరిస్థితిలను అర్థం చేసుకున్నామని, వెదురు పంటలను స్థానిక ప్రజలకు ఉపాధి మార్గంగా పరిచయం చేయడానికి పలు గ్రామాలు సందర్శించామని, ఈ పరిశీలన ద్వారా గిరిజన ప్రజల నుండి అనేక కీలక విషయాలు మా దృష్టికి వచ్చాయని, స్థానిక ప్రజలు వెదురు ప్రాజెక్టు పట్ల ఆసక్తి చూపిస్తున్నారని, వెదురు సాగుతో విజయవంతం సాధించడానికి అవసరమైన సహాయాన్ని సమర్థవంతంగా అందించడం కీలక ఉద్దేశమని, ఈ జిల్లా సందర్శనలో భాగంగా అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ఆతిథ్యం అభినందనీయమని, సందర్శన సమయంలో సిబ్బంది మరియు స్థానిక కమ్యూనిటీ సభ్యులు అందించిన ఆత్మీయ స్వాగతం ఆనందం కలిగించిందని, వారి సహకారంతో జిల్లా అభివృద్ధి పనుల్లో ముందుకు సాగడానికి ప్రోత్సాహం కలిగిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంహెచ్ఆర్పి నాగేశ్వరరావు, ఆర్ఐ వెంకటేశ్వర్లు, దుమ్ముగూడెం ఏపీఎం హేమంత్ ని, డిపిఎం రంగారావు, సీసీ నరసింహారావు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఏకలవ్య పాఠశాల నిరుపేద విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ




**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం డిసెంబర్ 3:** ఈరోజు ఏకలవ్య మోడల్ దుమ్ముగూడెం మండల కేంద్రం లక్ష్మీనగరం లో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు ఈ పాఠశాలకు చెందిన హిందీ ఉపాధ్యాయులు తాటి నాగేశ్వరావు మిత్రులు స్ఫూర్తి ఫౌండేషన్ ఫౌండర్ చింతల యాదయ్య (అడ్వాకెట్ ఆఫ్ హైకోర్టు హైదరాబాద్) లాయర్ బ్రహ్మాజీ (సత్తుపల్లి)లు మంగళవారం ప నూతన వస్త్రాలు బాహూకరించారు. పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ విజేందర్ సింగ్, నీరజ్ యాదవ్ చేతులమీదుగా పేద విద్యార్థులకు అందజేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇది చాలా గొప్ప సేవా కార్యమని ఇకముందు తాను కూడా ఈ సేవా కార్యక్రమంలో తన వంతుగా సహాయం చేస్తానని తెలియజేసారు, తన మిత్రుల ద్వారా పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించేందుకు కృషిచేసిన పాఠశాల హిందీ ఉపాధ్యాయులు తాటి నాగేశ్వరావుకి మ్యూజిక్ టీచర్ నాగశ్రీ అభినందనలు తెలిపారు. పేద విద్యార్థులకు దుస్తులు బహుకరించిన స్ఫూర్తి ఫౌండేషన్ యాదయ్య ఉపాధ్యాయుల బృందం కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# హాకీ బ్యాట్ పట్టిన ఐటిడిఏ పిఓ రాహుల్



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం డిసెంబర్ 3 :** తాను ఏజెన్సీ బాస్ ఆఫీస్ కార్యక్రమాలతో ప్రజలు విజ్ఞప్తులతో అనేక సమస్యల పరిష్కారంలో క్షణం తీరిక లేకుండా ఉండే భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ కాసేపు తాను హాకీ క్రీడాకారుడయ్యి హాకీ బ్యాట్ పట్టుకుని కాసేపు పాఠశాల విద్యార్థినిలతో హాకీ ఆడి సరదాగా గడిపారు. మంగళవారం దుమ్ముగూడెం మండలం గౌరవరం ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో గిరిజన బాలికలు క్రీడా స్థలాన్ని ఆయన పరిశీలించారు. మెనూ ప్రకారం పౌష్టికారమైన ఆహారము అందుతున్నది లేనిది విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు చదువుతోపాటు వారికి ఇష్టమైన క్రీడలలో పాల్గొని నైపుణ్యం సాధించడానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. ప్రతిరోజు చదువుతోపాటు ఉదయం సాయంత్రం తప్పనిసరిగా మీకు ఇష్టమైన క్రీడలలో శక్తి మేర పాల్గొని మీరు అనుకున్న లక్ష్యం సాధించాలని అన్నారు. గత నెలలో ఉట్నూరులో రాష్ట్రస్థాయి క్రీడలలో ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించడం చాలా గర్వకారణం అని తెలుపుతూ క్రీడాకారులను అభినందించారు.

# లక్ష్మీ నగరం పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు

- **పాఠశాల ఏర్పాటుకి గ్రామస్తులు యువత కృషి పట్టుదలే కారణం**
- **మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకుందాం**
- **భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకటరావు**

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం డిసెంబర్ 3:** దుమ్ముగూడెం మండల కేంద్రం లక్ష్మీనగరంలో నూతన పాఠశాల ఏర్పాటులో గ్రామస్థుల గ్రామ యువత కృషి పట్టుదల అభినందనీయమని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. లక్ష్మీనగరంలో మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ లక్ష్మీనగరంలో పిల్లలకు ఓనమాలు నేర్పే బడి లేకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారమవుతుందని భావించిన గ్రామస్తులు పట్టు వదలని విక్రమార్కుడిలా





ఉన్నతాధికారులు చుట్టూ తిరిగి పాఠశాలను సాధించుకున్నారని ఆయన అన్నారు. మన పిల్లలకు ఆస్తులు ఇచ్చిన ఇవ్వకపోయినా నాణ్యమైన విద్య అందించడం తల్లిదండ్రులుగా మనందరి బాధ్యత అని ఆయన గుర్తు చేశారు. పాఠశాల మౌలిక వసతుల కల్పనకు తాను ఎప్పుడూ ముందుంటానని అన్నారు. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా ఎన్నికైన తాను దుమ్ముగూడెం మండలాన్ని అన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. అనంతరం గ్రామస్తులు ఆయనను దుమ్ముగూడెం తహసిల్దార్ అశోక్ కుమార్ ను సాలువల కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎల్లం సీతమ్మ మాజీ సర్పంచు లు సరియం రాజమ్మ మట్ట వెంకటేశ్వరరావు( శివాజీ) పర్ణశాల జిల్లా పరిషత్ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఏజే ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరమాచినేని వినీల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లంక శ్రీనివాసరావు (అబ్బులు) బి ఆర్ ఎస్ మండల కన్వీనర్ కనితిరాముడు, నాయకులు కొత్తూరు సీతారామారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంజ శ్రీనివాసరావు పిలక వెంకటరమణారెడ్డి మాజీ ఉపసర్పంచ్ గుడ్ల రామ్మోహన్ రెడ్డి ఇసుగుర్తి రాజేశ్వరి మద్ది కుమారి పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ యువత పాల్గొన్నారు.